# దేశాలి
# రాజ సింహం

అలనాటి ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి

## శ్రీ బి.వి. సుబ్బారెడ్డి గారి సంక్షిప్త జీవిత చరిత్ర



రచన

కళాసృజనరత్న

**ఎస్.యండి. ఇనాయతుల్లా**

# రేనాటి
# రాజసింహం

అలనాటి ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి

బి.వి.సుబ్బారెడ్డి గారి సంక్షిప్త జీవితచరిత్ర


గ్రంథ రచయిత

కళాసృజనరత్న యస్.యండి.ఇనాయతుల్లా



పబ్లిషర్స్

బి.వి.సుబ్బారెడ్డి మెమోరియల్ పబ్లిషర్స్

అబ్బాస్ నగర్, కర్నూలు

*రేనాటి రాజసింహం*

*శ్రీ బి.వి.సుబ్బారెడ్డి గారి సంక్షిప్త జీవిత చరిత్ర*


*ప్రథమ ముద్రణ: 2013 నవంబర్*

*ప్రతులు : 1000*

*సర్వహక్కులు : రచయితవి*

*వెల : రూ. 100/-*

*ప్రతులకు :*

1. శ్రీ బి.భక్తశేషారెడ్డి
   7-1-29/బి/13, ప్లాట్ నెం: 401,
   శివగంగ అపార్ట్‌మెంట్, బేగంపేట, హైదరాబాద్ - 16
2. శ్రీ బి.వి.ప్రసాదరెడ్డి, మాజీ మండల ప్రసిడెంట్
   కోవెలకుంట్ల, కర్నూలు జిల్లా.
3. డా.బి.వి.రామకృష్ణారెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్,
   శ్రీసాయి కాలేజ్ ఆఫ్ డెంటల్ సర్జరి,
   వికారాబాద్ - 501 101
4. యస్.సాజిద్ సోహేల్
   S/o శ్రీ యస్.యండి.ఇనాయతుల్లా
   ఇంటి నెం: 80-129సి-6-బి,
   జహీర్ కాటేజ్, అబ్బాస్ నగర్, కర్నూలు-518 002
5. డా.యం.పి.యం.రెడ్డి
   80-11-97, మేడపైన,
   అబ్బాస్ నగర్, కర్నూలు- 518 002

డి.టి.పి: డి.దస్తగిరి, సెల్ : 9293124826, కర్నూలు - 518002

ముద్రణ:

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | బీవీ గారి విద్యాభ్యాసం | 1 |
| 2. | న్యాయవాద వృత్తి | 5 |
| 3. | స్వాతంత్ర్యోద్యమం | 8 |
| 4. | జిల్లా బోర్డు అధ్యక్షులుగా బీవీ | 12 |
| 5. | శాసనసభ్యునిగా బీవీ | 17 |
| 6. | ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతిగా తొలిసారి ఏకగ్రీవంగా ఎంపిక | 19 |
| 7. | ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతిగా రెండవసారి ఏకగ్రీవంగా ఎంపిక | 61 |
| 8. | బహమాస్‌లో బీవీ గారి ఉపన్యాసం బీవీ గారి స్వదస్తూరిలో ఆంగ్ల ఉపన్యాసం | 82 |
| 9. | ఆంగ్ల ఉపన్యాసానికి తెలుగు అనువాదం | 96 |
| 10. | తొలిసారి ఉపముఖ్యమంత్రిగా బీవీ | 111 |
| 11. | ప్రత్యేకాంధ్ర ఉద్యమంలో బీవీ | 118 |
| 12. | రెండవ సారి ఉపముఖ్యమంత్రిగా బీవీ | 127 |
| 13. | అసెంబ్లీ షేక్స్పియర్ రాజకీయ భీష్మాచార్యుడు | 128 |
| 14. | నింగికెగిసిన రాజకీయ ధృవతార | 132 |
| 15. | కోయిలకుంట్లలో బీవీ మెమోరియల్ పార్క్‌లో బీవీ గారి విగ్రహావిష్కరణ – అప్పటి శాసనసభ స్పీకర్, ప్రస్తుత ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి గారిచే ఆవిష్కరణ | 147 |
| 16. | బీవీ రాజకీయ వారసులు ... శ్రీ కానాల అంకిరెడ్డిగారు, శ్రీ బీవీ ప్రసాదరెడ్డి గారు | 154 |
| 17. | అవుకు బ్యాలెన్సింగ్ రిజర్వాయరుకు బీవీ గారి పేరు | 159 |

# 1. బీవీ గారి విద్యాభ్యాసం

రాయలసీమ సింహద్వారమైన కర్నూలు జిల్లాలో స్వాతంత్ర్యోద్యమంలో రాజీలేని పోరాటం చేసి రాణకెక్కిన రణధీరులు, భరతమాత దాస్య శృంఖలాలు ఛేదించేందుకు ప్రాణాలే పణంగా పెట్టిన సమరశీలురు ఎంతో మంది ఉన్నారు. (సిపాయిల తిరుగుబాటు ప్రారంభమైన 1857 ను భారత స్వాతంత్ర్యోద్యమానికి ప్రామాణిక సంవత్సరంగా చరిత్రకారులందరూ భావిస్తారు. కాని 1801 లోనే కర్నూలు జిల్లా తెరణెకంటి కోటపై తెల్లదొరలకు వ్యతిరేకంగా తిరుగుబాటు బావుటా రెపరెపలాడింది. కుంభిణీ ప్రభుత్వపు కర్కశమైన భూమి శిస్తు విధానాన్ని దీటుగా ప్రశ్నిస్తూ బ్రిటీషు దొరల ఎత్తులను చిత్తు చేసిన తెర్నేకంటి ముత్తుకూరు గౌడప్ప తొలి విప్లవ శంఖారావం పూరించాడు).

కర్నూలు జిల్లాలో అప్పట్లో ఈ ప్రాంతపరిధిలో ఉన్న జమ్మలమడుగు కోయిలకుంట్లను కలిపి రేనాటి సీమగా పిలుస్తారు. భారతదేశ రాజకీయ చిత్రపటంలో రేనాటి సీమకు ఒక ప్రత్యేకత ఉంది. ఈ ప్రాంతంలోని ఉయ్యాలవాడ, రూపనగుడి, సుద్దమల్ల, కోయిలకుంట్లలో పుట్టి పెరిగిన మహనీయులు భారతదేశ రాజకీయ, శాస్త్ర సాంకేతిక రంగాలను ప్రభావితం చేశారు. చరిత్రను సృష్టించారు. 1827 లో రేనాటి సీమలో రణన్నినాదం మ్రోగించి కుందూనదీ తీరంలో విప్లవ సంచలన కెరటమై ఎగిసి వచ్చిన ఉయ్యాల వాడ నర్సింహారెడ్డి నేటికీ అక్కడి ప్రజల నాల్కలపై నర్తించే పాటయ్యాడు. నల్లమలారణ్యంలో ఎరుపెక్కిన తూరుపు సైతం చిన్నబోయే విధంగా అరుణారుణ ఉద్యమ కిరణాలు ప్రసరించిన ఈ విప్లవ సూరీడు ప్రజల గుండెల్లో మేరునగధీరుడై నిలిచాడు. అందుకే రేనాటి సీమలోని ఉయ్యాలవాడ నేటికి తరగని పోరుజాడగా మిగిలింది. 1840 దశకంలో సంభవించిన ఘోరమైన ధాతుకరువు నుండి రక్షించి డొక్కలెండిన రైతు చేతిముద్దగా మారిన బుడ్డావెంగళరెడ్డి రేనాటి సీమలో పుట్టి పెరిగిన మరో మహోదాత్త పురుషోత్తముడు. మనిషిని మనిషి పీక్కుతినే కసాయి కరువు కరాళ నృత్యం చేస్తూ కటిక దారిద్ర్యం రాజ్యమేలిన తరుణంలో తన కరుణామృతాన్ని గంజి కేంద్రాలలో పంచిపెట్టి లక్షలాది అన్నార్తుల ఆకలి బాధ తీర్చిన

బుడ్డావెంగళరెడ్డి రేనాటి సీమకు ప్రాతఃస్మరణీయుడు. ఆయన దాతృత్వానికి అప్పటి బ్రిటిష్ రాణి విక్టోరియా గుండె కరిగి ఆయన కరకమలానికి బంగారు పతకంగా మారింది. రేనాటి సీమలోని ఈ ఇద్దరు మహనీయులలోని మహత్తర మానవత్వాన్ని చూసి కుందూనదీ తరంగాలు పరవశించి పరవళ్ళు త్రొక్కాయి. నల్లమలారణ్యంలో మానవీయ సుమసుగంధాలు పరిమళించాయి.

రేనాటి సీమలోని కుందూనదీ జలలాలో నల్లరేగళ్ళ నేలలోనే ఓ ప్రత్యేకమైన పోరాటపటిమ వుంది. నీతికి నిలబడి నిజాయితీగా ప్రజా సంక్షేమానికి కంకణబద్ధులయ్యే నిబద్ధత వుంది. అందుకే 19వ శతాబ్ధంలోని రేనాటి రణధీరత్వాన్ని రాగద్వేషాల కతీతమైన దాతృత్వ వారసత్వాన్ని 20వ శతాబ్దంలో కొనసాగించిన మరో మహత్తర మణిదీపం బీవీసుబ్బారెడ్డి ఈ సీమలో పుట్టి పెరిగారు. నిజాయితీకి నిలువెత్తు నిర్వచనంగా నిలిచిన ఈయన జీవితంలోని అణువణువు అడుగడుగూ ఆదర్శప్రాయం. రేనాటి సీమలోని కోయిలకుంట్లలో పుట్టి పెరిగిన బొల్లవరపు వెంకట సుబ్బారెడ్డి ఓ నడిచే పుస్తకం. నేటి రాజకీయ నాయకులందరూ మళ్ళీ మళ్ళీ చదవదగ్గ రాజనీతి పాఠం. కుందూనదీ తీరంలో పుట్టిన ఈ చిరుకెరటం అంతర్జాతీయ స్థాయిలో 1968లో బహామాస్‌లో జరిగిన ప్రపంచ ప్రజా ప్రతినిధుల సదస్సులో సుమధుర గళమై పలకింది. ప్రజాస్వామ్య పరిరక్షణ గురించి, ప్రపంచశాంతి పరిఢవిల్లాల్సిన ఆవశ్యకత గురించి అంతర్జాతీయ వేదికపై ఆయన చేసిన ప్రసంగం అత్యంత చారిత్రాత్మకమైంది. జిల్లాబోర్డు ఛైర్మన్‌గా, శాసన సభ్యునిగా, శాసనసభా స్పీకర్‌గా, ఉపముఖ్యమంత్రిగా ఆయన వేసిన ప్రతీ అడుగు, చేసిన ప్రతీ ప్రయోగం రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఓ చెరగని మైలురాయి. ప్రజాభ్యుదయం కోసం అనుక్షణం తనదైన బాణిని, తనదైన వాణిని ఎన్నడు వీడని రాజీపడని రాజనీతిజ్ఞుడాయన.

గంభీర వదనం వెనక గగనమంతటి ఔదార్యాన్ని, ఖంగుమనే కఠినమైన వాణి వెనక కరుణామృతం ప్రవహించే కృష్ణవేణిని దాచుకున్న మహనీయు డాయన. స్కూలు పిల్లలను తన కారులో ఎక్కించుకొని తమ స్కూళ్ల వద్ద దించివచ్చిన జిల్లా బోర్డు ఛైర్మన్‌గా, సభా హక్కుల ఉల్లంఘన సైపలేక రాజీనామా చేసిన శాసన సభాపతిగా, నిత్యం ప్రజాశ్రేయస్సునే కాంక్షించిన ఉప

ముఖ్యమంత్రిగా బీవీసుబ్బారెడ్డి తాను చేపట్టిన ప్రతి పదవిలో తనదైన ముద్ర వేశారు. రష్యా, లండన్, బహమాస్, జపాన్ వంటి దేశాలలో జరిగిన అంతర్జాతీయ ప్రజాప్రతినిధుల సభల్లో బీవీ సుబ్బారెడ్డి భారతీయతను, ఆంధ్రత్వాన్ని చాటి చెప్పారు. విశ్వ మానవ సౌభ్రాతృత్వాన్ని, వసుధైక కుటుంబాన్ని భారతదేశం అనునిత్యం ఆకాంక్షిస్తోందని విదేశీ ప్రతినిధుల ఎదుట స్పష్టం చేశారాయన.

పదవికోసం డబ్బు - డబ్బుకోసం పదవి అనే రోతరాజకీయం రాజ్యమేలుతున్న ప్రస్తుత సంక్లిష్ట సందర్భంలో ప్రజాసేవకోసం పదవి. పదవితో ప్రజాసేవ అని నిరూపించిన నిష్కళంక రాజకీయమూర్తి, తరతరాలకు చెరగని స్ఫూర్తి అయిన బీవీ సుబ్బారెడ్డి జీవితచరిత్ర కొందరి నైనా మారిస్తే ఈ పుస్తక రచన సార్థకమైనట్లే.

బొల్లవరపు వెంకటసుబ్బారెడ్డి 1903 జులై 4న కర్నూలు జిల్లా కోయిలకుంట్లలో జన్మించారు. ఈయన తండ్రి కానాల రామస్వామిరెడ్డి ఒక సాదా సీదా రైతు. ఈయన తల్లి శ్రీమతి నాగమ్మ గారు సాధారణ గృహిణి. బీవీసుబ్బారెడ్డి వాస్తవంగా 'కానాల' వంశానికి చెందినవారు. అయితే సుబ్బారెడ్డి 'బొల్లవరం' వంశానికి చెందిన కుటుంబానికి దత్తత వెళ్ళారు. దీనితో ఆయన పేరులో బొల్లవరం వచ్చి చేరింది. ఈయన సోదరులు కానాల బుచ్చిరెడ్డి, కానాల అంకిరెడ్డి. ఈయన తండ్రి రామస్వామి రెడ్డి సామాన్య రైతే అయినా పిల్లలను బాగా చదివించుకోవాలనే తపన కల్గినవాడు. బీవీసుబ్బారెడ్డి హైస్కూలు విద్యవరకు కోయిలకుంట్లలోనే పూర్తి చేశారు.

1926 లో ఈయన ఉన్నత విద్యకోసం మచిలీపట్నం వెళ్ళారు. అక్కడ నోబుల్ కాలేజీలో డిగ్రీలో చేరారు. కాలేజీ చదివే రోజుల్లోనే బీవీ సుబ్బారెడ్డి చాలా చురుకుగా అన్ని కార్యక్రమాల్లో పాల్గొనేవారు. ప్రధానంగా కళాశాలలో జరిగే వార్షికోత్సవాలలో, వక్తృత్వ పోటీలలో ఈయన తప్పని సరిగా పాల్గొనేవారు. కాలేజీ విద్యనభ్యసించే నాటినుండే బీవీసుబ్బారెడ్డి ఆంగ్లంలో, తెలుగులో అనర్గళంగా ప్రసంగించే నైపుణ్యాన్ని పెంపొందించు కున్నారు. వాద, ప్రతివాదాలు కల్గిన డిబేట్ పోటీలలో సుబ్బారెడ్డి పాల్గొని వేదికపై నుండి

తనదైన బలమైన వాణిని వినిపించేవారు. డిగ్రీ చదివే రోజుల నుండి ఆయన న్యాయవాద విద్యపై ఆసక్తి పెంచుకున్నారు. ముఖ్యంగా ఆయన కళాశాల రోజుల్లో పాఠ్యపుస్తకాలు చదవడంలోనే ఎక్కువ సమయం గడిపేవారు. ఏ అంశం గురించైనా ఆయన ప్రసంగించాలనుకుంటే దానికి సంబంధించిన సమగ్ర సమాచారాన్ని, గణాంక వివరాలను సేకరించనిదే ఆయన వేదిక ఎక్కేవారు కాదు. తన సహపాఠకులతో ఈయన ఈ విషయాలను స్పష్టంగా చెప్పేవారు. అందుకే బీవీ సుబ్బారెడ్డి మచిలీపట్నం కళాశాలలో ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. స్ఫురద్రూపం, స్పష్టమైన వాణి, అనర్ఘళమైన వాక్పటిమతో ఆయన ఒక నిబద్ధత గల్గిన విద్యార్థిగా గుర్తింపు తెచ్చుకున్నారు. అలనాటి సామాజిక దురాచారాలపై కూడా ఆయన స్పష్టమైన అభిప్రాయాలు వ్యక్తీకరిస్తూ సమతుల్యమైన సాధికార వాదనలను వినిపించేవారు. సముచితమైన చారిత్రక ఆధారాలతో గణాంక వివరాలతో తన వాదనను దృఢంగా వ్యక్తీకరించడం అలవర్చుకోవడం వల్లనే ఆయనే ఉత్తమ న్యాయవాదిగా రాణించారు.

1926 లో మచిలీపట్నం డిగ్రీ కళాశాలనుండి డిగ్రీ విద్య పూర్తి చేసిన అనంతరం సుబ్బారెడ్డి మద్రాసు యూనివర్సిటీలో న్యాయవాద విద్యకోసం చేరారు. న్యాయ శాస్త్ర విద్యాభ్యాసం చేస్తున్న రోజుల్లో సుబ్బారెడ్డి పలు పుస్తకాలను తిరగేశారు. అరుదైన వ్యాజ్యాల గురించి ప్రముఖ న్యాయస్థానాలు వాటిని పరిష్కరించిన తీరు గురించి లోతైన అధ్యయనం చేశారు. అనుభవజ్ఞులైన న్యాయవాదులతో ఈయన అనునిత్యం సంభాషించేవారు.

బాల్యం నుండి ప్రతీ అంశాన్ని సునిశితంగా పరిశీలించి దాని మూలాల నుండి ఉపరితలం వరకు పూర్తిగా అధ్యయనం చేసే స్వభావం సుబ్బారెడ్డి గారికి అలవడింది. న్యాయవాద విద్య అభ్యసిస్తున్నప్పుడు ఈయన చట్టాలపూర్తి స్వభావాలను, తద్వారా సమాజంలో నెలకొల్పగల నైతిక విలువల గురించి ఈయన సమగ్రంగా అధ్యయనం చేశారు. 1931 లో ఆయన మద్రాసు యూనివర్సిటీ నుండి న్యాయశాస్త్రంలో పట్టా పొందారు. అనంతరం నంద్యాలలో లాయర్‌గా ప్రాక్టీస్ ప్రారంభించారు.

# 2. న్యాయవాద వృత్తి

## ప్రముఖ క్రిమినల్ లాయర్‌గా..........

1932 నుండి 1940 వరకు సుబ్బారెడ్డి గారు లాయర్‌గా ప్రాక్టీస్ చేశారు. ఈ క్రమంలో ఆయన నంద్యాల, బనగానపల్లె, కోవెలకుంట్ల. ఆళ్ళగడ్డ తదితర ప్రాంతవాసులందరికీ క్రిమినల్ లాయర్‌గా తన సేవలందించారు. సుబ్బారెడ్డి గారు చేపట్టిన కేసు ఆరునూరైనా, నూరు ఆరైనా ఖచ్చితంగా గెలిచి తీరేవారు. తన వాదనా పటిమతో, కోర్టులో అందరూ అవాక్కయ్యేటట్లు చేసేవారు. ఆయనలోని స్వీయ క్రమశిక్షణ, నికార్సైన నిజాయితీ, లోతైన అధ్యయనం ఎదుటివాళ్ళను భయపెట్టేవి. ఆయనతో కేసు వాదించడమంటే ఆషామాషీ కాదని అప్పటి లాయర్లు అభిప్రాయపడేవారు.

పాలెగాళ్ళ పాలనా ప్రభావం గల్గిన అలనాటి రేనాటిసీమలో కరుడు గట్టిన నేర ప్రవృత్తి రాజ్యమేలింది. స్మశానంలోని శవాలు సైతం తిరిగి లేచివచ్చి పగసాధించి కక్షలు తీర్చుకుంటాయనే ఒక అభిప్రాయం ఆ రోజుల్లో ఈ ప్రాంతం వాళ్ళ నోళ్లల్లో నానేది. ఈర్ష్యాద్వేషాలు పగలు ప్రతీకారాలు, మాటపట్టింపులు మనుషలను మట్టుపెట్టేందుకు శపథాలు చేయడంలాంటి నేర సంస్కృతి రాజ్యమేలుతున్న రోజుల్లో సుబ్బారెడ్డి గారు క్రిమినల్ లాయర్‌గా రాణించారు. స్వభావ సిద్ధంగా శాంతచిత్తులైన ఈయన తనగాంభీర్యంతో నేర ప్రవృత్తిని గెలిచారు. తనను ఆశ్రయించిన ప్రతీ ఒక్కరికి న్యాయం చేశారు. కొన్ని సందర్భాలలో తన రాజకీయ వ్యతిరేక వర్గంలోని వారికి సైతం ఈయన కేసులు వాదించి గెలిపించారు.

పెండేకంటి వెంకటసుబ్బయ్య గారు బీవీ సుబ్బారెడ్డి గారితో అప్పట్లో రాజకీయ ప్రత్యర్థిగా ఉండేవారు. పెండేకంటి బంధువర్గంలోని ఒక వ్యక్తి ఒకసారి ఒక కేసుకు సంబంధించి సుబ్బారెడ్డి గారిని సంప్రతించడానికి వెనకాడారు. ఆయన తన కేసును చేపట్టక పోవచ్చని సందేహించారు. తటపటాయిస్తూనే ఆయన అప్పటి ఏకైక క్రిమినల్ లాయరైన సుబ్బారెడ్డి గారిని సంప్రదించక తప్పలేదు. కాని సుబ్బారెడ్డిగారు న్యాయం చేకూర్చటంలో రాజకీయ విభేదాలను ప్రక్కకు పెట్టారు. అన్యాయం ఏ వర్గం, ఏ కులం, ఏ మతం వరికి జరిగినా

ఆయన సహించేవారు కాదు. ఆ వ్యక్తి కేసును చేపట్టి సుబ్బారెడ్డి గారు నంద్యాల కోర్టులో గెలిచారు. ఎటువంటి దుస్సాధ్యమైన కేసునైనా సరే తన కుశాగ్రబుద్ధితో సునిశిత పరిశీలనతో అవలీలగా వాదించి గెలిపించ గలరనే పేరును ఆయన సొంతం చేసుకున్నారు. ఎనిమిదేండ్ల పాటు కర్నూలు జిల్లాలోనే ఆయన ప్రసిద్ధ క్రిమినల్ లాయర్‌గా పేరు గడించారు. తన విస్తృత అధ్యయనం ద్వారానే సుబ్బారెడ్డిగారు న్యాయవాద వృత్తిలో బాగా రాణించారు. అయినా తాను అపార అనుభవశాలిననే బింకం గాని, తానొక్కడినే సాధించగలననే అహంగానీ ఆయనలో ఏకోశానా కనిపించలేదు.

సుబ్బారెడ్డిగారి ఆంగ్ల, తెలుగు భాషా ధారాళ వాగ్వాద పటిమలే ఇతరులను భయపెట్టేవి గాని ఆయన తన విద్యా విజ్ఞాన గర్వం ప్రదర్శించి ఎవ్వరినీ ఎన్నడునూ భయపెట్టలేదు. అవినీతి, అక్రమాలు, అసత్యాలు ఆయన దరిచేరడానికి కూడా సాహసించేవి కావు.

**కోర్టులోనూ, కోర్టు బయటా సింహస్వప్నమే ...**

బీవీ సుబ్బారెడ్డి గారు నల్లకోటు ధరించి కోర్టులో అడుగుపెట్టారంటే ఆయన అందరికీ సింహస్వప్నమే. ఆ రోజుల్లో న్యాయశాస్త్ర నిపుణులని, పేరు గడించిన లాయర్లు సైతం బీవీగారు ఏ కేసునైనా వాదిస్తున్నారంటే చాలా జాగ్రత్తగా పరిశీలించేవారు. ఆయనకు ప్రతిగా వాదించడాన్ని ఒక పెద్ద సవాలుగా భావించేవారు. ఏరాసు అయ్యపురెడ్డి (ప్రస్తుత న్యాయశాఖామంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి తండ్రి గారు) బీవీ సుబ్బారెడ్డి గారి సమకాలికులు. ఏక కాలంలో న్యాయవాద వృత్తిలో ప్రవేశించారు. పలు కేసులలో విభిన్న పక్షాలలో వీరిద్దరూ వాదోపవాదాలు చేశారు. కొన్ని కేసులలో బీవీ సుబ్బారెడ్డి కోర్టులో వాదించిన తీరుకు, న్యాయశాస్త్రం నుండి ఆయన తీసుకున్న ఉదాహరణలు చట్టం తాలూకు లోతైన అవగాహనను చూసి హేమాహేమీలైన లాయర్లే విస్తుపోయారు. కొంత కాలం పాటు బీవీ సుబ్బారెడ్డి గారు జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షునిగా వ్యవహరించారు. కోర్టు బయట బార్ అసోసియేషన్ సమావేశాల్లోనూ బీవీ ప్రసంగాలు న్యాయవాదులను ఆకట్టుకునేవి.

నిరంతరం అధ్యయనమే మన వాదపటిమను పెంపొందిస్తుందని బీవీ

న్యాయవాదులకు హితవు చెప్పేవారు. న్యాయవాదిగా నల్లమలారణ్యంలోని పులులను సైతం అదుపు చేయగల శక్తి సామర్థ్యాలు మీలో వున్నందుకే మీరు రెండు సార్లు శాసన సభాపతిగా ఎంపికయ్యారని అసెంబ్లీలో కొందరు శాసన సభ్యులు బీవీ గారిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. సంపాదనపై కాకుండా సమన్యాయం చేయడంపైనే ఈయన దృష్టి కేంద్రీకరించడంతో ఉత్తమ న్యాయవాదిగా అందరి మన్ననలు పొందారు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Renati+Raja+Simham](http://kinige.com/book/Renati+Raja+Simham)**

* * *